
17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 5 డిసెంబర్ 2023 : పేజీలు 8


# హైదరా 'బాధ'లో కాంగ్రెస్

- గ్రేటర్‌లో ఖాతా తెరవని కాంగ్రెస్
- రాజధానిలో నాయకత్వం శూన్యం
- పార్టీకి దిశా నిర్దేశం ఎవరు?
- ఉమ్మడి రాష్ట్రంలో కళ కళ నేడు వెలవెల
- రేవంత్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ పరిధిలో అన్ని స్థానాల్లో ఓటమి









హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కాంగ్రెస్ అధికారం కోసం 10 సంవత్సరాలు వేచి చూచిన తరుణంలో అన్ని సర్వేల అంచనాలకు తగ్గట్టుగానే 64 స్థానాల్లో జయకేతనం ఎగురవేసి అధికారం చేపట్టింది. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో తన సత్తా చాటి ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న అధికారాన్ని చేపట్టి పార్టీ కార్యకర్తల్లో ఫుల్ జోష్ నింపింది. ఇలాంటి తరుణంలో ఆనందోత్సాహంలో ఉన్న పార్టీ నాయకులకు రాజధానిలో పరిస్థితి ఆందోళనలో పడేసింది. కనీసం ఒక్క సీటు కూడా ఇక్కడ సాధించలేకపోవడం పార్టీ నేతల్లో ఒకింత నిరుత్సాహం నింపింది. రాష్ట్రం మొత్తం వీచిన గాలి గ్రేటర్‌లో మాత్రం ఖాతా తెరవకపోవడం వెనుక మర్మం ఏమిటని పార్టీ నాయకులు బేరీజు వేసుకుంటున్నారు. దీనంతటికీ ప్రధాన కారణం రాజధానిలో సరైన నాయకత్వం లేకపోవడం, కార్యకర్తలను, సంప్రదాయ వోటును సమీకరించడంలో సరైన దిశానిర్దేశం చేసేవారే కొరవడటం ఆ పార్టీని నగరంలో మరింత కుంగదీసిందని చెప్పు కోవచ్చు. దీంతో పాటు అభ్యర్థుల ఎంపిక స్థానాలు గందరగోళం కొత్తవారికి అవకాశం కల్పించడం వంటివి కొన్ని చోట్ల మూడో స్థానంలోకి ఆ పార్టీని దిగజా ర్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలో జిహెచ్‌ఎంసి ఎన్నికలతో పాటు అన్ని నియోజకవర్గాల్లో తన సత్తా చాటి కనీసం ఇప్పుడు ఖాతా తెరవకపోవడం గలకారణం పూర్తిగా నాయకత్వ లేమి సుస్పష్టంగా కనబడింది. ఉన్నా కొద్దిమంది నాయకులు పార్టీని బలోపేతం చేయడంలో విఫలం కావడంతోపాటు పార్టీ అభివృద్ధికి కనీసం ఎలాంటి కార్యక్రమాలు చేయక పోవడం పార్టీని మరింత కుంగదీసింది. దానికి తోడు ఇప్పటి వరకు అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ అభ్యర్థులు వారి వారి స్థానాల్లో బలంగా ఉండటంతో కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందితో పాటు కాంగ్రెస్ అభ్యర్థులు వోటర్లను తనవైపు తిప్పుకోవడంలో పూర్తిగా విఫలమైనట్లు కనబడింది. మిగిలిన రాష్ట్రమంతా స్థానిక నాయకులతో పార్టీని నిలబెట్టుకున్నా రాజధానిలో ఒకటైన మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ప్రస్తుత పిసిసి ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి తన పరిధిలోగల ఏడు స్థానాలను కోల్పోవడం రాజధానిలో పార్టీ స్థాయిని నిరూపితం చేశాయి. గతంలో ఎంపీగా చేసిన అంజన్‌కుమార్‌యాదవ్, మధుయాష్కీ, చివరి నిమిషంలో కాంగ్రెస్‌లో చేరిన మైనంపల్లి వంటి గట్టి నాయకులు పార్టీని విజయతీరాలకు చేర్చలేకపోయారు. బిజెపి ఎట్టి పరిస్థితిలో తన ఖాతా తెరవకుండా చేయాలనుకున్న ముస్లిం వోటర్లను సైతం తనవైపు తిప్పుకోవడంలో పార్టీ పూర్తిగా విఫలమైందని చెప్పడానికి ముస్లింలు ప్రధాన భూమిక పోషించే జూబ్లీహిల్స్ వంటి నియోజకవర్గంలో కూడా అజారుద్దీన్ వంటి స్టార్ క్యాంపెయినర్‌ను అభ్యర్థిగా నిలిపినా గెలుపొందకపోవడం పార్టీకి ముస్లిం వోట్లు ఏమేరకు రాబట్టగలిగిందో అర్థమవుతుంది. మరొక నాలుగు నెలలు గడవకముందే పార్లమెంట్ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో నగరంలో గల మూడు పార్లమెంటు నియోజకవర్గాల్లో పార్టీ ఎలాంటి కార్యక్రమాలు చేసి ప్రజల దృష్టిని తనవైపు తిప్పుకుంటుందో వేచి చూడాలి.

## హ్యాట్రిక్ సాధించిన ఎమ్మెల్యే తలసాని



సనత్ నగర్,మేజర్‌న్యూస్: సనత్ నగర్ నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ సాధించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు నియోజకవర్గంలో నుంచి అభినందనలు వెల్లువెత్తాయి సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్రెడ్డి సనత్ నగర్ నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను తన నివాసం లో కలిసి శాలువాలతో సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు అలాగే ఎమ్మెల్యే తలసాని తను ఎప్పటి లాగే నిరంతరం ప్రజల్లో వుంటానని నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన సనత్ నగర్ నియోజకవర్గ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కోలను బాల్ రెడ్డి బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మరోమారు నగరంలో తన సత్తాను చాటుకున్న మజ్లీస్ పార్టీ


సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఈసారి జరిగిన అసెంబ్లీ ఏన్నికల్లో మజ్లీస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ 9 అసెంబ్లీ స్థానాలకు ఏన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను ఏన్నికలబరిలో దింపారు. అయితే ఈసారి పాత నగరంలో ఓటింగ్ శాతం బాగా తగ్గిపోవడం,కాంగ్రెస్ పార్టీపట్ల ముస్లీం మైనార్టీలు కాస్త ఆసక్తిని కనబర్చడంతో,ఒక్కసారిగా మజ్లీస్ పార్టీ నేతల్లో భయాలు నెలకున్నాయి. మొత్తానికి మజ్లీస్ పార్టీ తరపున అసెంబ్లీ ఏన్నికల్లో పోటీ చేసిన 9 స్థానాల్లో రెండు స్థానాల్లో ఓటమి పాలుకాగా, 7 స్థానాల్లో తమ సత్తాను చాటుకుంది. గతంలో మజ్లీస్ పార్టీకి ఏడు సీట్లు ఉండడం, ఈ సీట్లను కాపాడుకోవడంలో పార్టీ ఆధీష్టానం ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా పూర్తిగా గెలుపువైపు దృష్టిని కేంద్రీకరించి మిగతా 2లో

## చిన్నారి లక్ష్మితకు నాయకులు, ప్రజాప్రతినిధుల ఆశీస్సులు



నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04): నందిగామ మండల కేంద్రానికి చెందిన నాయకులు బి.కృష్ణయాదవ్ మనవరాలు లక్ష్మిత మొదటి జన్మదిన వేడుకలను సోమవారం హైదరాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు నందిగామ మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు హజరై చిన్నారి లక్ష్మీతకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ, ఎంపిటిసిలు చంద్రపాల్ రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, శివకుమార్ గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, చంద్రశేఖర్, వెంకట్‌రెడ్డి, మహిపాల్, ప్రేమ్, వంశీ పాల్గొన్నారు.

## అధికారులు,ప్రజాప్రతినిధుల సహకారం మరువలేనిదిఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కె.రవికుమార్



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 4 ): రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కె.రవికుమార్ అన్నారు.అక్టోబరు 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన దగ్గర్నుంచి ఈనెల 3తేదీ ఆదివారం జరిగిన పోలింగ్ ప్రక్రియ ముగిసేవరకు ఎన్నికల నిర్వహణలో ఉన్న అధికార యంత్రాంగానికి ప్రజలు, పార్టీలు నిష్పక్షపాతంగా సహకారం అందించాయన్నారు.ప్రశాంత ఎన్నికల నిర్వహణకు అందించిన సహకారం ఎప్పటికీ మరువలేనిదన్నారు. ఈ క్రతువులో భాగస్వాములైన అధికారులు, సిబ్బందిని రవికుమార్ అభినం దించారు.అధికారులు సమష్టిగా పనిచేయడం వల్లే ఎన్నికల్లో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా నిర్వహించామని గుర్తుచేశారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు పట్ల సంతోషం వ్యక్తం చేసిన ఎస్.భానుచందర్



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04) : కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి శ్రమించిన ప్రతి ఒక్కరికీ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సింగదాసరి భానుచందర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త పట్టుదలతో పని చేశారన్నారు. ప్రతి గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలు తెలియజేశారన్నారు. ఈ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపుతో సంబరాలు మొహమ్మద్ హబీబ్ ఓమర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్04):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ పహడీ షరీఫ్ లో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొహమ్మద్ హబీబ్ ఓమర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు వీధి వీధినా ర్యాలీ నిర్వహించి పటాకులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పందెం భాస్కర్ యాదవ్,అమీర్ అలీ, పి శ్రీశైలం యాదవ్, పి వినయ యాదవ్, అంజయ్య,రాకేష్ యాదవ్, సర్వర్,సయ్యద్, ఇబ్రహీం, సయ్యద్ అక్బర్, బాలరాజ్ గౌడ్, పాల్గొన్నారు.

## సర్వదలియా గోరక్షా మంచ్ ఆధ్వర్యంలో నిర్వహించే సీతారామ కళ్యాణ మహోత్సవ కరపత్రాల ఆవిష్కరణ





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃడిసెంబర్,6న సర్వదలియా గోరక్షా మంచ్ తరపున నిర్వహించే సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలకు సంబంధించిన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జైపాల్ సింగ్,రిధేష్ జాగిర్దార్,ప్రమోద్ కృష్ణ శాస్త్రి,రాంకిశోర్ రాంకావత్,ముఖేష్ శర్మ,చంచల్ సుగంధి,పీనా అగర్వాల్,సుమన్ అగర్వాల్,నమ్రతా నావల్,సవితా సోనీ,రేఖా సుగంధ్‌లు పాల్గొని సీతారామ కళ్యాణ మహోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు.



ఘంటసాల అభిమాని 'మద్దాళి': 'ఘంటసాల అభిమానిగా.'పుస్తకావిష్కరణసభ రవీంద్రభారతిలో జరిగింది. సాంస్కృతికబంధు సారిపల్లి కొండలరావు, డా.ఓలేటి పార్వతీశం,ఎంవీఆర్ కృష్ణప్రసాద్,ఎస్వీరామారావు ,యువకళావాహిని అధ్యక్షులు –లంకా లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. –ముషీరాబాద్/రవీంద్రభారతి మేజర్‌న్యూస్

# మరోమారు నగరంలో తన సత్తాను చాటుకున్న మజ్లీస్ పార్టీ

***మొదటిపేజీ తరువాయి...*** పాత సీట్లను కాపాడుకోవడానికి ఎంతో శ్రమించవల్సి వచ్చింది. మజ్లీస్ పార్టీనుంచి ఎన్నికైన వారిలో చాంద్రాయణ్‌గుట్టనుంచి అక్బరుద్దీన్ ఓవైసీ,యాకుత్‌పురానుంచి జాఫర్ హుస్సేన్ మెరాజ్,చార్మినార్ నుంచి మీర్ జుల్ఫికర్ అలీ, బహదూర్‌పురానుంచి ముబీన్,మలక్‌పేట్‌నుంచి అహ్మద్ బలాల,కార్వాన్‌నుంచి కౌసర్‌మోహియుద్దీన్,నాంపల్లినుంచి మాజీద్ హుస్సేన్‌లు విజయం సాధించారు. వీరిలో కొత్తగా మాజీద్ హుస్సేన్,ముబీన్‌లు ఉన్నారు. అంతేగాక రాజేంద్రనగర్‌నుంచి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన కార్వాన్ డివిజన్ కార్పొరేటర్ ఎం. స్వామి యాదవ్,జూబ్లీహిల్స్‌నుంచి ఎన్నికల్లో పోటీచేసిన షేక్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ ఫరాజుద్దీన్‌లు ఓటమి పాలయ్యారు. మొత్తానికి రాష్ట్రంలో బి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన ఏమ్మెల్యేలను ఓటర్లు చుక్కలు చూయించి,ఓడించి,కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టగా,మజ్లీస్ పార్టీమాత్రం తమ పాత సీట్లకు ఏమాత్రం ధోకా లేకుండా,మజ్లీస్ పార్టీ మాత్రం మరోసారి తమ సీట్లను పదిలం పరుచుకుంది. అయితే ఈసారిమాత్రం మజ్లీస్ పార్టీ అధికంగా హిందూవులు నివసించే బస్తీల్లోసైతం ఏన్నికల ప్రచారం నిర్వహించడమేగాక, బి.ఆర్.ఎస్. పార్టీ తరపున ఏన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఏన్నికల్లో అధికంగా హిందూవుల ఓట్లు చీల్చేవిధంగా,ముస్లీం బస్తీల్లోకి ఏమాత్రం ఏన్నికల ప్రచారం నిర్వహించకుండ వీరిమీద తగిన నిబంధనలు విధించడంతో, మజ్లీస్ పార్టీ మరోసారి తమ సత్తాను చాటుకుని పాత ఏడు సీట్లను తిరిగి కాపాడుకుందని స్థానిక రాజకీయ మేధావులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణలో బీజేపీకి ఆదరణ

**–పెరిగిన ఓటు బ్యాంక్ –చేవెళ్ల బీజేపీ ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి**

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 4) ః తెలంగాణలో బీజేపీకి ఆదరణ లభించిందని, ఓటు బ్యాంక్ కూడా పెరిగిందని చేవెళ్ల బీజేపీ ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి తెలిపారు. చేవెళ్ల మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణలో బీజేపీకి ఆధరణ లభించిందని, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో పాటు గట్టి పోటీ ఇచ్చారన్నారు. ఇతర పార్టీ అభ్యర్థులకు దీటుగా నిలిచారన్నారు. గతంలో తెలంగాణలో ఒకటి, రెండు సీట్లు గెలిస్తే ఇప్పుడు ఏకంగా 8సీట్లు గెలుచామన్నారు. దేశంలో కూడా ప్రధాని మోడీ పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఆరికేపూడి గాంధీ ముచ్చటగా మూడోసారి భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో గాంధీ నివాసానికి బయలుదేరి ఆరికేపూడి గాంధీ పూలబోకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ చేసిన అభివృాఎద్ధి పనులే గెలిపించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, మాయ రాజయ్య, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, బాలనర్సయ్య, ఎడ్ల సంపత్ రెడ్డి, రాజనర్సింహ రెడ్డి, సునీల్, దాకురీ అక్కి రెడ్డి, స్వామి, మహేందర్ రెడ్డి, సాయి బాబా, రామకృాఎష్ణా రెడ్డి, నాగరాజు, బాలశౌరి, లక్ష్మణ్ మేస్త్రి, మల్లేశ్, రాజి రెడ్డి, రవి ఇతర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ సాధించిన అభిమాన నాయకుడికి అభినందనల వెల్లువ







కొంపల్లి మేజర్ న్యూస్ : చరిత్రను తిరగరాస్తూ 85576 ఓట్ల మెజారిటీతో నూతన రికార్డులను సృష్టించి, రాజకీయ చదరంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సాధించుకున్నకుత్బుల్లాపూర్ అభివృాఎద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానందకి శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు సోమవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాసం వద్దకు భారీ సంఖ్యలో చేరుకొని శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్నా శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీలు చినంగి వెంకటేశం ముదిరాజ్, సన్న కవితా శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బూర్గుబావి హనుమంతరావు, కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని గజమాలలో, శాలువాలతో ఎమ్మెల్యే కేపీ వివేకానందకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా పాలనకు స్వాగతం

**-రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు -చంపాపేట్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల సంబరాలు -మధుయాష్కి గౌడ్ వజీర్ ప్రకాష్ గౌడ్‌లకి జ్ఞాపికలను అందజేసిన గోపాల్ ముదిరాజ్**




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: అరాచక పాలనకు స్వస్తి పలికి ప్రజాపాలనకు స్వాగతం పలికిన రాష్ట్ర ప్రజలకు కృాతజ్ఞతలు తెలిపిన చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా చంపాపేట్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రెండు పర్యాయాలు అధికారం చేపట్టినా ఎల్బీనగర్లో ఓటమిపాలైందని, నేడు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసిన ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు విభిన్న తీర్పుని ఇచ్చారని అన్నారు. ఎల్బీనగర్ అభివృాఎద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యేతో పాటు అధికార పార్టీ సహాయ సహకారాలతో భాగస్వాములమవుతామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చేందుకు విశేష సేవలు అందించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్యాంపెనింగ్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ మరియు ఎల్బీనగర్ ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్ లకి గోపాల్ ముదిరాజు జ్ఞాపికను అందజేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయినందువలన. హార్థిక శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్తీక్ ముదిరాజ్, దీపక్ ముదిరాజ్, అర్జున్, రాహుల్, రంజిత్ గుప్తా, జంగయ్య గౌడ్, ఆల వెంకటరెడ్డి ప్రసాద్ గారు, రామ్ గౌడ్, సుబ్రహ్మణ్యం, మొదలగు వారు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు.

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును ఎమ్మెల్యేగా గెలిపించిన కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు

**జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి**



కాప్రా,మేజర్ న్యూస్ :సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును ఎమ్మెల్యేగా గెలిపించిన కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలని,తెలంగాణ ప్రజల మన్ననలు పొంది, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కు సీపీఐ శుభాకాంక్షలు తెలువుతున్నదని సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి మాట్లాడుతూ గత 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కార్మికులు, కర్షకులు,అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని,మంచి పాలన ఇస్తామని అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ లోపభూయిష్టమైన విధానాలతో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టివేసారని,ఈ నేపథ్యంలోనే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను రాష్ట్ర ప్రజలు తిరస్కరించారని వారు అన్నారు.ప్రజా ఆకాంక్షలను పక్కనపెట్టి, స్వార్థ, నియంత పోకడలను అనుసరించిన బీఆర్ఎస్ ఇప్పటికయినా కళ్లు తెరిచి సమాజాన్ని గమనించాలని వారు సూచించారు. కాంగ్రెస్, సీపీఐ ఉమ్మడిగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి విజేతలుగా గెలిచిన ఎమ్మెల్యే లకు సీపీఐ పార్టీ విప్లవాభివందనాలు తెలియజేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆకాంక్షలకు పెద్దపీట వేయాలని, నిర్ణయాల అమలులో ప్రజాభీష్టం మేరకు నడుచుకోవాలని వారు సూచించారు.ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం జవాబుతారీతనంగా ఉండాలని వారు అన్నారు.



కార్తీక మాసం లో నగరం నుండి వేములవాడ కొండగట్టు నాంపల్లి శ్రీశైలం కీసర శ్రీ కాళహస్తి ..ఇలా శైవ క్షేత్రాల్లో నూ పుణ్య స్థలాల్లో సందర్శకుల తాకిడి పెరిగింది.నగరం నుండి భక్తులు ఎంత దూరమైనా ప్రయాణం చేయడం విశేషం..ముషీరాబాద్ మేజర్ న్యూస్



గాంధీ భవన్ లో దళిత విభాగం అద్యక్షులు నగరిగారి ప్రీతం గారి అధ్వర్యంలో తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చినందుకు స్వీట్లు పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది ఈకార్యక్రమములో మాజీ మంత్రి చిన్నారెడ్డి మేడ్చల్ జిల్లా యస్సీ విభాగం అద్యక్షులు పత్తి కుమార్హైదరాబాద్ చైర్మన్ అచ్యుత్ రమేష్ బాబు రంగారెడ్డి జిల్లా యస్సీ విభాగం చైర్మన్ బర్రె రాజ్ కుమార్మేడ్చల్వడ్డిపల్లి రాజేశ్వర్ పృాఎద్వీ రాజ్ జిల్లా సలహాదారులు పిజి సుదర్శన్ శ్యామ్ సుందర్ మేడ్చల్ జిల్లా వైస్ చైర్మన్ మధు మోహన్ కన్వీనర్ ముఖేందర్ మధు సాయి ప్రశాంత్ నవీన్ తదితరులు పాల్గొన్నారు. కాప్రా,మేజర్ న్యూస్ :

## కూకట్ పల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

**-నాపై నమ్మకం పెట్టి నన్ను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు -ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృాఎద్ధి చేస్తానని.. నాపై నమ్మకం పెట్టి నన్ను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ముచ్చటగా మూడవసారి అత్యధిక మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గం ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృాఎష్ణారావు కృాఎతజ్ఞతలు తెలియజేశారు. గడిచిన రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా మి ఆదరాభిమానాలతో నియోజకవర్గాన్ని అభివృాఎద్ధి పథంలో నడిపెందుకు కృాఎషి చేశానన్నారు. నాపై నమ్మకంతో మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించిన మీ అందరి రుణం తీర్చుకోలేనిదనీ మి నమ్మకాని వమ్ము చేయకుండా అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు పరిష్క రించేందుకు కృాఎషి చేస్తాననీ హామీ ఇస్తున్నాననీ అన్నారు. నా విజయం కోసం కృాఎషి చేసిన మీ అందరికీ మరో మారు ధన్యవాదాలు తెలియజేస్తున్నాననిమాధవరం కృాష్ణారావు చెప్పారు.

## ప్రజా తీర్పును శిరసావహిస్తం

- పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు
- కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు...
- కూకట్ పల్లి బిజెపి జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ప్రజా తీర్పును శిరసావహిస్తున్నామని కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి జనసేన బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జనసేన బిజెపి అభ్యర్థిగా బరిలో ఉన్న నాకు సుమారు 40000 ఓట్లతో మద్దతు తెలిపిన కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలకు రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. నాకు సహకరించిన నియోజకవర్గ జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా నాకు అండగా నిలబడి ప్రచారంలో మరింత ఉత్సాహం నింపిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తో పాటు అగ్ర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల్లో గెలువు ఓటములను సమానంగా స్వీకరిస్తూ ప్రజల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం నా వంతు కృాఎషి చేస్తూనే ఉంటానని అన్నారు. కూకట్ పల్లి బరిలో ఉన్న నన్ను ఆదరించిన ప్రజలకు రుణపడి ఉంటాను అని తెలిపారు. పోటీలో ఓడిపోయిన నిత్యం ప్రజలతోనే, నియోజకవర్గ ప్రజలు, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలతో పాటు పవన్ కళ్యాణ్ అభిమానులు నాపై చూపిన అభిమానాన్ని జీవితంలో మర్చిపోలేను అని అన్నారు.

## ఆశ్రయ్ ఆకృతి హైదరాబాద్‌లో అపూర్వమైన విజయంతో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం




హైదరాబాద్: మేజర్ న్యూస్ : ఆశ్రయ్ అకృాఎతి డిసెంబరు 4న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని జరుపుకుంది. ఇది ప్రముఖ కార్పొరేట్లను ఒకచోట చేర్చి, సీఎస్ఆర్, వాలంటీర్ అవార్డుల ద్వారా వారి విశిష్ట సహకారాన్ని గుర్తించి, ప్రజల అసాధారణ ప్రతిభను ప్రదర్శించింది. వైకల్యాలతో.సత్యసాయి నిగమాగమంలో జరిగిన ఈ కార్యక్రమంలో అపూర్వమైన సమావేశానికి సాక్ష్యమిచ్చిన ప్రభావవంతమైన వ్యక్తులు మరియు కార్పొరేట్ నాయకులు ఈ ముఖ్యమైన కారణానికి తమ మద్దతు, ప్రోత్సాహాన్ని అందించారు. మల్టీమీడియా, యానిమేషన్ విద్యార్థుల కోసం స్టేట్ స్ట్రీట్ ల్యాప్టాప్లను ఉదారంగా విరాళంగా అందించడంతో పాటు, కోక్లియర్ ఇంప్లాంట్ చేయబడిన పిల్లలకు సౌండ్ ప్రాసెసర్లు మరియు వినికిడి పరికరాల కోసం క్వుఅల్కమ్ యొక్క అమూల్యమైన సహకారం, వారి నిబద్ధత కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీని మరియు విద్యా అవకాశాలను ప్రోత్సహించింది. ఈ కార్యక్రమం లో క్వాల్కమ్ వైస్ ప్రెసిడెంట్ (ఇంజనీరింగ్). శశి రెడ్డి, నితిన్ శర్మ, సీనియర్ డైరెక్టర్ ఆఫ్ టెక్నాలజీ క్వాల్కామ్లో పేటెంట్ కౌన్సెల్, మణి శ్యామ్ సుందర్, హైదరాబాద్ సైట్ డైరెక్టర్, డెల్ టెక్నాలజీస్, రాజేష్ తుమ్మలగంటి, సీనియర్ డైరెక్టర్-ఫైనాన్స్ హెడ్ డిజిటల్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్, . శరత్ బాబు చితిరాల, స్టేట్ స్ట్రీట్ ఇండియాలో మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఐటీ డెలివరీ మేనేజర్గా గ్లోబల్ లింక్ ఐటి టీమ్లో భాగం, శ్రీకాంత్ బంగుండే, సెక్షన్ హెడ్, కాక్పిట్ ఇంజనీరింగ్ డిజైన్, హ్యుందాయ్, గోవింద్ కంకాణి, జోనల్ ప్రెసిడెంట్, జోన్-12 , సుధామ నాయక్, ఆపరేషన్, సాయి కుమార్ చింతారెడ్డి, వీపీ, సాఫ్ట్వేర్ ఇంజినీరింగ్, బాబు, దర్శకుడు ఆశ్రయ్ అకృా ఎతి వ్యవస్థాపకుడు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌ను కలిసిన తెలంగాణ మాదిగ సంఘం నేతలు



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం పట్ల తెలంగాణ మాదిగ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కడిగల్ల రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం టీపీసీసీ చీఫ్ అనుముల రేవంత్ రెడ్డిని సంఘం అధ్యక్షుడు రాజు బృందం కలిశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కష్టం వృధా కాలేదన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని రాజు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కోరుకున్న విధంగా మార్పు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



డివిజన్ ఖాదిరి కాలనీ వాసులతో కలిసి హస్తినాపురం డివిజన్ మాజీ వార్డ్ కమిటీ మెంబర్ సయ్యద్ పాషా ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా సుధీర్ రెడ్డి గెలుపొందిన సందర్భంగా కాలనీవాసుల తో కలిసి స్వీట్లు పంచి పటాసులు పేలుస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెరాస డివిజన్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ అబ్బాస్ ,జాబ్రి కాలనీ సభ్యులు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్

# ప్రజలు న్యాయం వైపు నిలిచి కాంగ్రెస్‌కు పట్టంగట్టారు

-అహంకారంతో ఇష్టారీతిన వ్యవహరించిన వారికి ప్రజాతీర్పు చెంపపెట్టు -కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజలలోనే, ప్రజలతోనే ఉంటుంది

-వీర్లపల్లి విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు : మాజీ సర్పంచ్ జండగూడెం సుదర్శన్‌గౌడ్



కొత్తూరు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04): షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రజలందరికీ ఎల్లవేళలా రుణపడి ఉంటామని మాజీ సర్పంచ్ జండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీని గుండెల్లో పెట్టుకొని కార్యకర్తలు కాపాడుకున్నారని, ప్రజల్లో పార్టీ సంక్షేమ పథకాలను ప్రచారం చేసి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సుదర్శన్‌గౌడ్ మేజర్‌న్యూస్ తో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులతో పాటు అన్ని విభాగాల కార్యకర్తలకు, ఎన్నికల్లో బాగా పనిచేసిన వారందరికీ మంచి భవిష్యత్ ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి పై ఎంతో విశ్వాసంతో తనపై నమ్మకంతో వెంట నడిచిన ప్రజా ప్రతినిధులకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. షాద్ నగర్ నియోజకవర్గంలో ధర్మానికి అధర్మానికి జరిగిన యుద్ధంలో ధర్మమే గెలిచిందని, వీర్లపల్లి విజయంతో షాద్ నగర్ ప్రజలంతా సంబురాలు జరుపుకుంటున్నారని ఆయన అన్నారు. కొత్తూరు మున్సిపల్ కేంద్రంలో అహంకారపు పూరిత మాటలు మాట్లాడిన వారికి చెంపపెట్టు లాంటి సమాధానమిచ్చిన కొత్తూరు మున్సిపాలిటీ ప్రజలందరికీ సుదర్శన్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఫుడ్ పాయిజన్‌కు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అరుణ్‌కుమార్, శ్రీనివాస్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 4) : చేవెళ్ల మండల పరిధిలోని ఊరెళ్ల రెవెన్యూలో ఉన్నటువంటి సాగర్ కళాశాలలో బీసీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ నడుస్తున్నది. అందులో 26మంది బాలికలు ఫుడ్ పాయిజన్‌కు గురైన విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షకార్యదర్శులు అరుణ్‌కుమార్, శ్రీనివాస్ హుటాహుటిన చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల దగ్గరికి వెళ్లి మిగితా విద్యార్థులతో మాట్లాడడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....



పాఠశాలలో నాసిరకం వంట సామాగ్రి ఉపయోగిస్తున్నారని, వాడిపోయినటువంటి కూరగాయలతో వంట చేస్తున్నారని దాని కారణంగా విద్యార్థులు అస్వస్థతకు గురి కావడం జరిగిందన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

## బాల మణికంఠ సన్నిధిలో అయ్యప్ప స్వామి భక్తుల మాలధారణ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్04):నిత్య పూజలతో మామిడిపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుందన్నారు బాల మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయ ధర్మకర్త మద్ది జగదీశ్వర్ రెడ్డి గురుస్వామి.బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో శ్రీ బాల మణికంఠ అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం 20 మంది భక్తులు అయ్యప్ప స్వామి మాలధారణ చేశారు. ఆలయ ధర్మకర్త మద్ది జగదీశ్వర్ రెడ్డి గురుస్వామి, జగన్మోహన్ రెడ్డి గురు స్వామి, కోట్ల రంగనాథ్ గురు స్వాముల పర్యవేక్షణలో కన్నె స్వాములు ప్రవీణ్, నాగభూషణం, రమేష్ తదితరులు నియమనిష్ఠల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి,మాల వేసుకున్నారు.ఇప్పటివరకు 80 మంది భక్తులు మాల ధారణ చేశారు. మరో రెండు రోజుల్లో ఈ సంఖ్య 108 కి చేరుతుందని జగదీశ్వర్ రెడ్డి గురుస్వామి తెలిపారు.

## ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ గెలుపులో సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపిన డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04) : రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రకాష్‌గౌడ్ మరో సారి గెలుపొందడం సంతోషంగా ఉందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరూ ప్రకాష్‌గౌడ్ గెలుపును తమ గెలుపుగా భావించి సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సంతోషి రాజిరెడ్డి, సీనియర్ నాయకులు యాదిరెడ్డి, రాజిరెడ్డి, ప్రేమ్‌గౌడ్, దశరత్, చంద్ర ప్రకాష్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శివ, నరేష్, సురేష్, సుజిత్, కుమారి, లలిత, రాజ్యశ్రీ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు సార్లు ఓటమి ఎరుగని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 4 ):రాజేంద్రనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ వరుసగా నాలుగోసారి విజయం సాధించారు. 2009లో తొలిసారిగా తెలుగుదేశం పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పై పోటీ చేసి 7485 ఓట్ల మెజార్టీ సాధించారు. 2014లో తెలుగుదేశం పార్టీ నుంచి ఎన్డీఏ పొత్తుల్లో భాగంగా రెండోసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పై 25881 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. 2018లో టిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రేణిగుంట్ల గణేష్ పై 58373 ఓట్ల అత్యధిక మెజార్టీతో మూడోసారి విజయకేతనం ఎగురవేసి తనసత్తా చాటి ప్రత్యర్థికి ముచ్చెమటలు పట్టించారు. అదే రెట్టింపు ఉత్సాహంతో ఈ దఫా 2023 ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి పై నాలుగోసారి 32096 ఓట్ల ఆధిక్యంతో విజయాన్ని సొంతం చేసుకున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యే అయ్యారు. ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ తిరుగులేని లీడర్ గా గుర్తింపు తెచ్చుకున్నారు. 2009 నుంచి 2023 అసెంబ్లీ ఎన్నికలలో ఒక్కసారి ఓటమి ఎరుగకుండా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ హవా చాటుకున్నారు. ఈ దఫా ఎన్నికల్లో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ విజయం అంత సునాయాసం కాదని విస్తృతంగా ప్రచారం జరిగింది. ఒక దశలో ఓటమి పాలవుతారంటూ కూడా ప్రత్యర్థులు ప్రచారం చేశారు. వీటన్నింటిని చిత్తు చేస్తూ రాజేంద్రనగర్ లో తన భారీ విజయాన్ని మరోమారు సుస్థిరం చేసుకున్నారు.

## మొక్కు చెల్లించుకున్న అయ్యప్ప మాలధారణ భక్తులు



నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04): షాద్‌నగర్ అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ విజయం సాధిస్తే యాదాద్రి లక్ష్మీనర్సింహ్మస్వామిని దర్శించుకుంటామని మొక్కుకున్న నందిగామ మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన అయ్యప్పమాలధారణ భక్తులు సోమవారం స్వామివారిని దర్శించుకోవడం జరిగిందని అయ్యప్పమాలధారణ గురుస్వామి కావలి ప్రభాకర్‌యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వీర్లపల్లి విజయం సాధించి భారీ మెజార్టీతో ఎమ్యెల్యేగా గెలుపొందడంతో అయ్యప్ప గురుస్వాములు , భక్తులు లక్ష్మీనర్సింహుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరిగిందని ఆయన వివరించారు. లక్ష్మీనర్సింహ్మస్వామిని దర్శించుకున్నవారిలో అయ్యప్ప మాలధారణ గురుస్వాములు , భక్తులు కావలి సుధాకర్, నందు, ప్రభు, నరేందర్, సాయి తదితరులున్నట్లు ప్రభాకర్ యాదవ్ వివరించారు.

## ఘనంగా ఘంటసాల జయంతి వేడుకలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 04) : మండల కేంద్రంలో సోమవారం ఘంటసాల 101వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. గాయకుడు మోహన్ రెడ్డి, ఘంటసాల అభిమాని విష్ణు వర్ధన్ ఆధ్వర్యంలో ఘంటసాల చిత్ర పటానికి పువ్వుల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి ఘంటసాల పాటలు ఆలపించి ఆకట్టుకున్నారు. అనంతరం స్థానికులకు మిఠాయిలు, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో విష్ణు వర్ధన్, వెంకట్ రెడ్డి, వెంకటాచారి, పాండు, రాజు, వెంకటయ్య, జంగయ్య, శ్రీనివాసులు, అనంతరాములు, పెంటయ్య, పాల్గొన్నారు.

# ప్రకాశ్‌గౌడ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన రూపారెడ్డి



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 04): తెలంగాణ శాసన సభ ఎన్నికల ఫలితాల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి 4వ సారి ఎమ్మెల్యేగా గెలుపోందిన ప్రకాశ్‌గౌడ్‌ను మణికొండ మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా అందు బాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్య క్రమంలో స్థానిక మహిళలు, నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.



# డిజైనర్స్ పేరు వింటే మళ్లీ రావాలనిపిస్తోంది : నటి లక్ష్మి మంచు

-గ్లామ్ పరిశ్రమ పోస్టర్‌ను ఆవిష్కరించిన నటి లక్ష్మి మంచు

-హైటెక్స్ వేదికగా డిసెంబర్ 8, 9తేదీలలో నిర్వహణ




సోమాజిగూడ/మేజర్ న్యూస్:మహిళల మనుసును దోచే అన్ని రకాల అద్భుతమైన ఫ్యాషన్, ఆభరణాల ఎగ్జిబిషన్ సంబంధించిన గ్లామ్ పరిక్రమ లేబుల్‌ను తెలుగు నటి మరియు నిర్మాత లక్ష్మి మంచు హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం రాడిసన్ బ్లూ హోటల్‌లో గ్లామ్ పరిక్రమ ఎగ్జిబిషన్ నిర్వాహకులు సోనా చత్వానీ, లలితా జార్జ్, మల్లికా రాణి సెట్టి, శోభా సుధాకర్ నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్ హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మకమైన హైటెక్స్ వేదికగా డిసెంబర్ 8 మరియు 9, 2023లో జరగనుందనీ నిర్వాహకులు వెల్లడించారు.ఈ లేబుల్ లాంచ్ ఈవెంట్‌లో నటి లక్ష్మి మంచు మాట్లాడుతూ మహిళలకు సంబందించిన ఫ్యాషన్, ఆభరణాలు, లైఫ్‌స్టైల్ అందుబాటులో ఉంటాయన్నారు. నిర్వాహకులు చెప్పినట్టుగా ఇక్కడికి వచ్చే డిజనర్స్ పేర్లు వింటుంటే నేను మల్లి ఎక్సిబిషన్ సమయంలో మల్లి వస్తానని అన్నారు. మహిళలు మారుతున్న లైఫ్‌స్టైల్ అనుగుణంగా, వారికీ ఇష్టమైన ఫ్యాషన్, ఆభరణాలు ఎంపిక చేసుకోవచ్చున్నారు. గ్లామ్ పరిక్రమ ఎడిషన్ 1 కోలాహలంగా ఉంటుందని, అత్యుత్తమమైన వాటిని ప్రదర్శించే 150 స్టాల్స్‌ను కలిగి ఉన్నాయని అన్నారు. క్లాసిక్ సమకాలీనంగా కలిసే మీ ప్రియమైన వారందరికీ ఇది ఒక-స్టాప్ ఆనందాన్ని ఇస్తుందన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మేము నిర్వహిస్తున్న ఈ మొట్టమొదటి ఎగ్జిబిషన్ లో అన్ని వయసుల వారికి అనుగుణమైన ఫ్యాషన్ డిజైనర్ ఉత్పత్తులను తీసుకురానున్నమనీ, కంచి, పైత్ని, పటోలా, బెనారస్ మరియు భుజ్ వంటి ప్రసిద్ధ ప్రాంతాల నుండి నేత కార్మికులను ఒకచోట చేర్చి, విభిన్న వస్త్రాలను ప్రదర్శిస్తుందని అన్నారు.

## ఎగ్జిట్ పోల్ ఫలితాలలో 98% వాస్తవ ఫలితాలు వెల్లడి చేశాము ...చాణక్య స్ట్రాటజిస్ సంస్థ సంస్థ చైర్మన్ ముఖేష్




సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఎగ్జిట్ పోల్ ఫలితాల ను 98% కచ్చితత్వం తో ఇచ్చామని , తాము ప్రతీ నియోజకవర్గం లో ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయడం ద్వారా ఈ కచ్చితమైన ఫలితాల ను ప్రజల ముందు వుంచగలిగామని , ప్రతీ పోలింగ్ కేంద్రం నుంచి 20 నుంచి 30 శాంపిల్స్ సేకరించి ఖచ్చితమైన రిపోర్ట్ సాధ్యమైంది అని చాణక్య సర్వే సంస్థ చైర్మన్ ముఖేష్ వెల్లడించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బి.అర్.ఎస్ పార్టీ మీద యువత, నిరుద్యోగులు పూర్తీ వ్యతిరేకతను స్పష్టం గా చూపించారనీ, ప్రజలు తీవ్రంగా మార్పు కోరుకోవడం, ఇతర అంశాలు తీవ్రంగా ప్రభావం చూపాయనీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేదని, కెసిఆర్ నిరంకుశ పాలనకు అంతం పలకాలని ప్రజలు ప్రత్యామ్నాయం లేకనే కాంగ్రెస్ పార్టీ వైపూ మొగ్గు చూపారు అని ఆయన వెల్లడించారు. కేవలం రెండు టికెట్ల విషయంలో తమ అంచనాలు తప్పాయనీ, మహానగర పరిధిలోని ప్రజలు ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్ కు మద్దతు పలికారనీ పేర్కొన్నారు. గతంలో కూడ తమ సంస్థ వెల్లడించిన సర్వే ఫలితాలు వాస్తవాల కి దగ్గరగా వున్నాయని,తాము ప్రస్తుతం ఎన్నికల్లో పోటీ చేసిన 26 మంది ఎమ్మెల్యేల కి వ్యూహకర్తలు గా పని చేశామని వారందరూ కూడా విజయం సాధించారు అని తెలిపారు.

# ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ టోర్నమెంట్‌కు ఎన్నికైన వివేకానంద హైస్కూల్ విద్యార్థినులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఈనెల 4వ తేదిన నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూరులో జరుగనున్న ఇంటర్ డిస్ట్రిక్టు కబడ్డీ టోర్నమెంట్‌కు హైదరాబాద్ జిల్లా కబడ్డీ జూనియర్స్ తరపున గుడిమల్కాపూర్ ఉషోదయాకాలనీలోని ప్రముఖ విద్యా సంస్థ అయిన వివేకానంద హైస్కూల్‌కు చెందిన 10వ తరగతిలో చదువుతున్న ఐదుగురు విద్యార్థినులు,9వ తరగతిలో చదువుతున్న విద్యార్థినులు ఏన్నికై,ఆర్మూర్‌కు బయలు దేరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కమలేష్ కుమారి,పాఠశాల కరస్పాండెంట్ గాదె శ్రీనివాస్‌రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ రయీస్ ఫాతీమాలు వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఇంటర్ డిస్ట్రిక్టు కబడ్డీ టోర్నమెంట్‌లో తమ సత్తాను ప్రదర్శించి, టోర్నమెంట్‌లో మెమోంటోను కైవసం చేసుకుని,పాఠశాలకు మంచి పేరు,ప్రతిష్టలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి అభినందనలు-జిల్లా అధ్యక్షులు ఎస్.ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన సాధారణ ఏన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి నందుకుగాను,కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ముజీబ్‌హుస్సేనీ తెలిపారు. సోమవారం టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ ఉద్యోగుల పక్షాన కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేకంగా హార్ధిక శుభకాంక్షలు తెలియజేస్తున్నట్లు, పెండింగ్‌లోనున్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను కొత్తగా ఏర్పడే రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కరిస్తుందని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నూతన ప్రభుత్వానికి తమ యూనియన్‌కి చెందిన ఉద్యోగులందరు ప్రభుత్వానికి పూర్తిగా అండగా నిలుస్తారని ఆయన చెప్పారు.





కార్తీక మాసం సోమవారం ను పురస్కరించుకుని అంబరపేట సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు దంపతులు కీసరగుట్ట లోని శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.దేవాలయం లో పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తి శ్రద్ధలతో దీపారాధన జరిపారు.అనంతరం అర్చకులకు దీపాదానం నిర్వహించారు.అంతకుముందు సంప్రదాయబద్దంగా వేదపండితులు నిర్వహించిన సాలగ్రామ పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు



కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతోటి గెలుపొందిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహారాష్ట్ర టూరిజం ట్రావెల్ అండ్ రోడ్ షో



హైదరాబాద్ మేజర్ న్యూస్: ట్రావెల్ ట్రేడ్‌ను అనుసంధానం చేయడం ద్వారా మార్కెట్ సామర్థ్యాన్ని అన్వే షించే ఉద్దేశంతో, మహారాష్ట్ర టూరిజం తన వాటాదారులు / భాగస్వాముల సహకారంతో వివిధ ట్రేడ్ ఫెయిర్ లలో పాల్గొనడంతో పాటు దేశవ్యాప్తంగా 8-సిటీ రోడ్ షో టూర్ ను ప్రారంభించింది. ఈ వాణిజ్య ఉత్సవాలు మహారాష్ట్ర అందించే అపారమైన ట్రావెల్, టూరిజం ల్యాండ్‌స్కేప్‌ను తెలియజేయడానికి వన్-స్టాప్ షాప్ గా ఉంటాయి. చారిత్రక వారసత్వం, బీచ్‌లు, మతపరమైన చిహ్నాలు, హిల్ స్టేషన్లు, వన్య ప్రాణులు, సాహస క్రీడలు, రుచికరమైన వంటకాలు, సాంస్కృతిక ఉత్సవాలు, రవాణా కనెక్టివిటీ మొదలైన వాటితో మహారాష్ట్ర అత్యంత ఇష్టపడే పర్యాటక ప్రదేశాలలో ఒకటిగా పరిగణించబడుతోంది. గత ఏడాది మహారాష్ట్ర టూరిజం నిర్వహించిన ఈ కార్యక్రమానికి అద్భుత స్పందన వచ్చిన నేపథ్యంలో ప్రఖ్యాత నగరం హైదరాబాద్ ఈ రోడ్ షో నీ నిర్వహిస్తున్నారు . ఈ సందర్భంగా పర్యాటక విభాగం కార్యదర్శి,, జయశ్రీ భోజ్ మాట్లాడుతూ, గత సంవత్సరం మా రోడ్‌షోల నుండి అద్భుతమైన స్పందన వచ్చిన తర్వాత, ఈ సంవత్సరం కూడా కొత్త మా ర్కెట్‌లలో రోడ్ షో సిరీస్‌ని నిర్వహించడం, ఇప్పటి వరకూ ఉపయోగించని అవకాశాలను అన్వేషించడం పట్ల మేం సంతోషిస్తున్నాం. మా ఉద్దేశం పర్యాటకాన్ని ప్రోత్సహించడం, అంతర్ రాష్ట ప్రయాణం, పర్యాటకా న్ని పెంచడం. హైదరాబాద్ లో మా రోడ్‌షోకి ఇంత గొప్ప స్పందన రావడం సంతోషంగా ఉంది. వివిధ అం శాల కారణంగా మహారాష్ట్ర ఒక రాష్ట్రంగా ప్రయాణ, పర్యాటక అవకాశాలతో సమృద్ధిగా ఉంది. కోవిడ్ తర్వా త, పర్యాటక పరిశ్రమ పునరుద్ధరణ పొందుతోంది. మహారాష్ట్రలోని ట్రావెల్ కంపెనీలు బుకింగ్ ట్రెండ్‌లలో పుంజుకుంటున్నాయి. దేశంలో జరగబోయే అన్ని రోడ్‌షోలకు ప్రజల నుండి గొప్ప స్పందన లభిస్తుందని మేం అనుకుంటున్నాం అని అన్నారు.

## ఘంటసాల అభిమానిగా ..పుస్త కావిష్కరణ

ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్:అమర గాయకుడు ఘంటసాల 102వ జయంతి సందర్భంగా రఘురాం రచించిన/ఘంటసాల అభిమాని గాగ్రందావిష్కరణ రవీంద్ర భారతి లో జరిగింది.యువక శవాహిని లంకా లక్ష్మీ నారాయణ ఆధ్వర్యం లో జరిగింది.సారిపల్లి కొండలరావు సౌజన్యంతో ఈ కార్యక్రమం జరిగింది.మామిడి హరి కృష్ణ ఓలేటి పార్వతీశం ఎం వీ ఆర్ క్రిష్ణ ప్రసాద్ ఎస్వీ రామారావు పాల్గొన్నారు.సురేఖా మూర్తి సినీ సంగీత విభావరి జరిగింది.

# మార్పుపై నగరవాసుల ఆశలు

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అనుకున్నదొకటి అయినదొకటిగా అయింది నగరం లోని ప్రజల పరిస్థితి. జిల్లాల్లో కాంగ్రెస్ గెలిస్తే నగరం లో ప్రజలు బీఆర్ఎస్ ను గెలిపించారు.దీంతో ప్రజలు అయోమయం లో పడ్డారు.కొత్త ప్రభుత్వం లో సంక్షేమ ఫలాలు అందాలంటే ఎలా అని సందేహపడ్తున్నారు. కాంగ్రెస్ ఆరు గారెంటీలు మానిఫెస్టో లో ఏముంది అని నగరవాసులు చర్చించుకోవడం కన్పించింది.ఆర్టీసీ బసుల్లో మహిళలు ఉచిత బస్ ప్రయాణం పై చర్చించుకోవడం కన్పించింది.ఎవరు సీఎం అవుతారని హాట్ టాపిక్ అయింది.ఒక్కసారిగా నగరం లి ప్రజల మూడ్ మారింది.కొత్త ప్రభుత్వం పై కోటి ఆశలు పెట్టుకుంటున్నారు నగర వాసులు.

# గుజరాతి ఏక్తా మహెూత్సవం రత్నం- 24



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నగరంలో తెలంగాణ గుజరాతీల కోసం క్రీడలు, సంస్కృతి, ప్రతిభ అందాల పోటీ అతిపెద్ద ఈవెంట్. తెలంగాణ గుజరాతీ సమాజ్ ద్వారా నిర్వహిం చబడుతుందని సోమాజిగూడ లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ ఈ ఈవెంట్ 7 జనవరి, 2024 నుండి 21 ఏప్రిల్, 2024 వరకు కొనసాగుతుంది అని నిర్వాహకులు వెల్లడించారు. జి.ఈ.ఎం-24 జనవరి 4, 2024న తెలంగాణ గుజరాతీల భారీ రోడ్ షోతో ప్రారంభించబడుతుందని, మరియు 7 జనవరి, 2024 నుండి 21 ఏప్రిల్, 2024 వరకు 4 నెలల పాటు ప్రదర్శించబడుతుందని అన్నారు. 4 నెలల ఈవెంట్‌లో క్రీడలు, క్రికెట్, మహిళల కోసం బాక్స్ క్రికెట్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, కిడ్స్ ఫ్యాషన్ షో, మిస్ మిసెస్ తెలంగాణ గుజరాతీ, డ్యాన్స్ గుజరాతీ డ్యాన్స్, ధారియా కడాకియా వాయిస్ ఆఫ్ గుజరాతీ, నాచ్ బలియే చాలా మరిన్ని ఉంటాయి. గుజరాతి ఏక్తా మహోత్సవం-జి.ఈ.ఎం యొక్క గ్రాండ్ ఫినాలే ఏప్రిల్ 2024 లో ప్రదర్శించబడుతుందని అన్నారు. ఈ ఈవెంట్ లో ప్రతినిధులుగా శ్రీ ప్రేమల్ పరేఖ్ ప్రెసిడెంట్-తెలంగాణ గుజరాతీ సమాజ్, చందూలాల్ పటేల్-వైస్ ప్రెసిడెంట్, మన్సుఖ్ పటేల్, వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ గుజరాతీ సమాజ్, మినల్ వఖారియా-జనరల్ సెక్రటరీ, కృష్ణకాంత్ పారిఖ్-కోశాధికారి, చేతన్ భోగాని-ట్రస్టీ జస్మత్ పటేల్-చైర్మన్ ఉన్నారని పేర్కొన్నారు.

## వధశాలలో అక్రమంగా ఒంటెలను వధిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టోలిచౌకిలోని హకీంపేట్‌లో అక్రమంగా ఏర్పాటు చేసిన వధశాలలో ఒంటెలను వధిస్తున్న ముగ్గురు నిందితులను నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని ఠాస్క్‌ఫోర్స్ డి.సి.పి. నితికా పంత్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి......టోలిచౌకి హకీంపేట్ కుంటకు చెందిన మహ్మద్ ఇస్మాయిల్ (30)టోలిచౌకి సనా హోటల్ ప్రాంతానికి చెందిన మహ్మద్ సల్మాన్ (23),హకీంపేట్ కుంటకు చెందిన సిరాజ్ ఖాన్ (40)లుకల్సి ఒంటె మాంసంను అమ్మి అధికంగా లాభాలు గడించేందుకు తగిన పథకాన్ని రచించారు. టోలిచౌకిలోని పారామౌంట్ కాలనీ గేట్ నెం.2వద్ద బెస్ట్ బీఫ్ షాప్‌లో నిందితుడు మహ్మద్ ఇస్మాయిల్ మాంసం అమ్మే పనిచేస్తున్నాడు. మధ్య ప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన శ్యామ్ అనే వ్యక్తి గత మూడు నెలలక్రితం ఏడు ఒంటెలను ఈ ముగ్గురు కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన ఒంటెల్లో మూడు ఒంటెలను హకీంపేట్ కుంటలోని నిర్జీవ ప్రదేశంలో వధించి, వాటి మాంసాన్ని తమకు తెలిసిన వారికి కిలో రూ.400లకు అమ్ముతున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు తగిన సమాచారం లభించినట్లు డి.సి.పి. తెలిపారు. ఆదివారం తమ పోలీసులు నిఘా ఉంచి, అక్రమంగా ఒంటెలను వధిస్తున్న ప్రాంతానికివెళ్ళి,ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని,వారివద్దనుంచి 4 ఒంటెలు,కత్తులు,కట్టింగ్ సపోర్ట్ ఉడ్,తూకం త్రాసును స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం వీరిని ఫిల్మ్‌నగర్ పోలీసులకు అప్పగించడం జరిగిందని డి.సి.పి. నితికా పంత్ తెలిపారు. ఈ దాడిలో నార్త్ జోన్ ఇన్స్పెక్టర్ ఎల్.భాస్కర్‌రెడ్డి,అడ్మిన్ కె.శ్రీకాంత్ ,ఎస్.ఐ.లు బి. ఆశోక్‌రెడ్డి,పి.జ్ఞానదీప్,జి.నవీన్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## విజయంతో తిరిగొచ్చిన ఎర్ర సూర్యుడిని ఘనంగా సత్కరించిన దిగ్గజ కామ్రేడ్లు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా భారీ మెజారిటీ తో గెలుపొందిన సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు కు హైదరాబాద్, హిమాయత్ నగర్, సిపిఐ రాష్ట్ర కార్యాలయం, మఖ్దూమ్ భవన్ లో సిపిఐ జాతీయ కార్యదర్శి డా. కె. నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, ప్రజాపక్షం సంపాదకులు కె. శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికి, శాలువా, వుషాగుచ్చాలిచ్చి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా డా. కె. నారాయణ మాట్లాడుతూ సిపిఐ మిత్రపక్షమైన కాంగ్రెస్ పార్టీ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నందుకు రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు అభినందనలు తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ అవినీతి, కుటుంబ, నియంత పాలన, బిఆర్ఎస్ నాయకుల అరాచకాలు, దౌర్జన్యాలతో ప్రజలు విసిగిపోయి చిత్తుగా ఓడించి చిరునామా లేకుండా చేసారని అన్నారు. సిపిఐ, కాంగ్రెస్ అభ్యర్థులను ఎమ్మెల్యేలుగా గెలిపించిన రాష్ట్ర ప్రజలకు అయన కృఎతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డా. కె. నారాయణ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ



ప్రజానాట్య మండలి ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సిపిఐ కార్యాలయ కార్యదర్శి ఏ. గోవింద్ రావు, సిబ్బంది దశరథ్, శ్రీరాములు, రాజ్ కుమార్, సురేందర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు కందిమళ్ళ సాంబశివరావుకు చాట్ల శ్రీరాములు పురస్కారం



'రసరంజని'/చాట్ల శ్రీరాములు థియేటర్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో రంగస్థల ప్రముఖుడు చాట్ల శ్రీరాములు 92వ జయంతిని నేడు 5న మంగళవారం సాయంత్రం 6గం.లకు రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నారు. ఈమేరకు డా.కేవీ రమణాచారి కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. డా.కేవీ మాట్లాడుతూ చాట్ల జయంతిని పురస్కరించుకుని ప్రతిభాపురస్కారాన్ని రంగస్థల నటుడు,రచయిత డా.కందిమళ్ళ సాంబశివరావుకు ప్రదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రూ.15వేల నగదు పురస్కారం ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. చాట్ల శ్రీరాములు థియేటర్ ట్రస్టు నుండి ఇది 25 వ పురస్కారం అని డా.కేవీ తెలిపారు. తెలుగు విశ్వవిద్యాలయం వీసీ తంగెడ కిషన్‌రావు , బొల్లినేని కృష్ణయ్య, దుగ్గిరాల సోమేశ్వరరావు, డా.డీఎస్ఎన్‌మూర్తి, తనికెళ్ళభరణి, బుర్రాసాయిమాధవ్‌లు అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా 'బూడిద'-హాస్యనాటికను ప్రదర్శిస్తారని తెలిపారు. యువభేరి థియేటర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ నాటక ప్రదర్శన ఉంటుందని , డా.కేవీరమణాచారి సభాకార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారని రసరంజని నిర్వాహకులు పేర్కొన్నారు. -ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శభాకాంక్షలు తెలిపిన గోపాల్ చౌదరి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధించిన మాధవరం కృఎష్ణ రావుకు కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు పిడికిటి గోపాల్ చౌదరి ఆయనకు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గోపాల్ చౌదరి మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే మాధవరం కృష్ణారావు ప్రజలు గెలిపించారని అన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా అరికెపూడి గాంధీ అఖండ మెజారిటీతో గెలిచిన సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ చౌరస్తా దగ్గర భారీ ర్యాలీ లో అరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మాధవరం రాజా దేవి రంగారావు ఆయనను శాలువాతో సత్కరించి సీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర రావు, నాయినేని చంద్రకాంత్ రావు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉద్యమకారులు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కార్యకర్తలు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విజయం మాదే

- కాంగ్రెస్ నాయకులు సీఎన్.రెడ్డి, భవానిశంకర్
- పార్టీ అమలుపరుస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన వారికి అందే విధంగా కృషి చేద్దామని పిలుపు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్.. ఈ నెల 3న వెలువడిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనసభ ఎన్నికల ఫలితాల్లో నైతికంగా కాంగ్రెస్ పార్టీయే విజయం సాధించిందని ఆ పార్టీ నాయకులు స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి భవాని శంకర్ పేర్కొన్నారు. వెలువడిన ఫలితాలపై పార్టీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులతో వారు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. బూత్ ఏజెంట్లు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వారికి అధికారులు సహకారం అందిస్తు ఇతర పార్టీల ఏజెంట్లు చేసిన అభ్యంతరాలను పట్టించుకోకపోవడం లాంటి ఇబ్బందులను ఎదుర్కున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విలేకురులతో భవాని శంకర్ మాట్లాడుతూ ఈవీఎం మిషన్ల సీల్‌కు సంబంధించి ఏజెంట్ల సంతకాల విషయంలో టాలీ కాకపోవడం అలాగే కౌంటింగ్ సమయంలోఈవీఎంల సీల్ తెరిచి ఉండడం అనేక అనుమానాలకు చోటు కల్పిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీయే కాకుండా ఇతర పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులకు సైతం ఫలితాలపై అభ్యంతరాలు ఉన్నాయని తెలియజేస్తు అజారుద్దీన్ న్యాయ పోరాటానికి సిద్ధం అవుతున్నారు వారికి మనమంతా తోడుగా ఉండాల్సిన అవసరముందని సూచించారు. సీఎన్.రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా మనవైపు ఉన్నా ఈ ఫలితాలు ఒకింత ఆవేదనకు గురి చేసిన మాట వాస్తవం, కాంగ్రెస్ పార్టీ ఎవ్వరికి ఎలాంటి తాయిలాలు ఇవ్వకుండా డబ్బులు పంచిన బీఆర్ఎస్‌ను దీటుగా ఎదుర్కొని 68 వెయిలకు పైగా ఓట్లు సాధించిపెట్టి ఓటర్లు నైతికంగా గెలుపును మనకే అందించారు. ప్రభుత్వం మనది, ప్రజలు మనవారు పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీల పథకాల ఫలాలను అర్హులైన ప్రతీ కుటుంబానకి అందే విధంగా కృషి చేసి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేకుండా చేయడంమే మనముందున్న కార్తవ్యం అని పిలుపునిచ్చారు. డివిజన్ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి అజారుద్దీన్ ఎల్లప్పుడు మనకు తోడుగా ఉంటారు, కాంగ్రెస్ పార్టీ పాలనలో డివిజన్‌లో ఉన్న మౌలిక సదుపాయాల సమస్యలు త్వరలో పరిష్కారాం దిశగా సాగుతాయని సీఎన్.రెడ్డి నాయకులకు , కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జ్ఞానేశ్వర్, జాఫర్ హుస్సేన్, అరుణ్ గౌడ్, ఆండళమ్మ, సాయి, అదువయ్య, లక్ష్మణ్, రవిందర్ రెడ్డి, దేవెందర్ పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గాంధీ మూడవసారి ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీని వివేకానంద నగర్ రామకృఎష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ఎమ్మెల్యే గాంధీని కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగేందర్ రెడ్డి, సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ , జి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గాంధీ గెలిచిన సందర్భంగా గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు పార్టీ అభ్యర్థిని కష్టపడ్డ గెలిపించినస్థానిక నాయకులకు వారు పార్టీ ఆఫీసులో సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్షులు పురందరెడ్డి పెద్ద భాస్కర్ రావుకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.